షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

1st Year
Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

- ఎస్సీ వర్గీకల ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం
- న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశాలు
- కొనసాగుతున్న తెలంగాణ మంత్రివర్గ సమావేశం



హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగుతోంది. కాగా, మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. - మిగతా3లో



## మేం త్వరలో బీజేపీకి మరో గిఫ్ట్ ఇస్తాం

- త్వరలో బీజేపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై శ్రీధర్ బాబు
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని ఓడించాయన్న మంత్రి
- ఆ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందన్న శ్రీధర్ బాబు
- బీజేపీ, బీఆర్ఎస్ కలయిక వారి పతనానికి తొలి అడుగు అన్న మంత్రి

హైదరాబాద్

త్వరలో బీజేపీకి మరో గిఫ్ట్ ఇస్తామని సెటైర్లు వేశారు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు.తాము బీజేపీకి ఎన్నో గిఫ్ట్ లు ఇచ్చిమని, మళ్లీ గిఫ్ట్ ఇస్తామంటూ ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ రంజాన్ గిఫ్ట్ లపై చేసిన వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు కౌంటర్ఇచ్చారు. - మిగతా3లో

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు

- అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్
- భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి




## 'సేవ్ తెలంగాణ సపోర్ట్ బీజేపీ మా నినాదం'

- బీజేపీని తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారు
- అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- రానున్న రెండు నెలల్లో అన్ని కమిటీలు పూర్తి చేసుకుంటాం
- రాష్ట్రంలో పూర్తి బలోపేతం దిశగా పని చేస్తాం
- అసెంబ్లీలో ఈ ప్రభుత్వాన్ని ప్రజల తరపున అడుగడుగునా ప్రశ్నిస్తాం

# తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ..

- లగచర్ల, హకీంపేట భూసేకరణపై హైకోర్టులో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ
- లగచర్ల భూసేకరణపై స్టే విధించిన హైకోర్టు
- లగచర్ల, హకీంపేటలో భూసేకరణ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు
- తదుపరి విచారణను వాయిదా వేసిన హైకోర్టు






హైదరాబాద్

లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లగచర్ల, హకీంపేటలో భూసేకరణ చేయవద్దంటూ హైకోర్టు స్టే విధించింది. భూసేకరణను ఆపేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో భారీ షాక్ తగిలింది. హకీంపేట భూసేకరణ నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ.. తక్షణమే భూసేకరణ ఆపేయాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా దుండిగల్ మండలం హకీంపేట పరిధిలో 8 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే చట్ట ప్రకారం పరిహారం చెల్లించకుండా.. బలవంతంగా భూసేకరణ చేపడుతున్నారంటూ బాధితులు న్యాయ పోరాటానికి దిగారు. హకీంపేటకు చెందిన శివకుమార్ బాధితుల తరపున పిటిషన్ వేయగా.. అడ్వొకేట్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం.. భూసేకరణపై స్టే విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ - మిగతా3లో


# మెట్ పల్లి డివిజన్ స్థాయి అధికారిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు


- అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించి అక్షరాల ఒక లక్ష యాభై వేలు ఫోన్ పే నగదు రూపంలో వసూల్
- మరో రెండు లక్షల వరకు ఇవ్వాల్సిందే లేదంటే నీ అంతు చూస్తాం అని సదరు అధికారికి బెదిరింపు
- భయభ్రాంతులకు గురైనా ఆ అధికారి పోలీసులను ఆశ్రయించిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి మార్చి 06** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం రాజేశ్వర్ రావు పేట్ గ్రామంలో వరద కాలువ వెంబడి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో సంఘటనా స్థలానికి సదరు అధికారి చేరుకున్నారు. స్థానికుల తో వివరాలు తెలుసుకొని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి సమాచారం నిమిత్తం ఫిర్యాదుదారుడికి అధికారి ఫోన్ చేయగా, ఆ ఫోన్ చేస్తున్న చిత్రాలను ఓ వ్యక్తి వీడియోలు తీసి ఆ తీసిన వీడియోలతో బెదిరింపులకు గురిచేసి తీసి ఆ అధికారి దగ్గర నుండి మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేయగా భయపడిన అధికారి లక్షా 50 వేల వరకు అందజేయడం జరిగింది. అంతటితో ఆగకుండా మరో 2 లక్షల రూపాయలు ఇవ్వాలని లేకుంటే ఆ అధికారి మీద అట్రాసిటీ కేసు పెడతామంటూ భయభ్రాంతులకు గురి చేసినట్లు బాధితుడి ద్వారా తెలుస్తోంది. పేరున్న ఓ కాంగ్రెస్ యువజన నాయకుడు మధ్యవర్తిగా వ్యవహరించి డీల్ సెటిల్ మెంట్ చేసి లక్షా యాభై వేల రూపాయల డబ్బులు వసూలు చేసినట్లు బాధితుని సమాచారం. జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం పోలీసు స్టేషన్ లో ఆ నలుగురి పై కేసు నమోదైనట్లు ఎస్సై అనిల్ తెలిపారు.



## ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తున్న

# జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం

**ఎస్ఎఫ్ఐ,ఎఐవైఎఫ్ ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీలు**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 06:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తుంది.విద్యార్థులు, తల్లిదండ్రులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగేందర్ , ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ లు మాట్లాడుతూ జిల్లాలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నది. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న సమయంలో ఎలాంటి ఫీజులు లేవని, ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి, తీరా జాయిన్ అయ్యాక మెరిట్, ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల నుంచి అక్రమంగా కళాశాల యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తున్నది. మెరిట్ విద్యార్థులు ఫ్రీ సాధించి జ్యోతిష్మతిలో చేరితే ఫీజుల గురించి ఒత్తిడి చేస్తుండడంతో, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల





తల్లిదండ్రులు కూడా ఒత్తిడికి గురవుతున్నారు.
కావున పై విషయంలో విచారణ జరిపించి జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని, విద్యార్థులకు న్యాయం చేయగలరని వారు డిమాండ్ చేశారు. అదనపు భారం విద్యార్థులపై యాజమాన్యం మోపకూడదు విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు అని వారిని ఫీజులు కడితేనే మిడ్ ఎగ్జామ్ కు అనుమతిస్తాం అని విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నారు కావున ఇప్పటికైనా యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది కావున కలెక్టర్ స్పందించాలని కోరారు
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తిరుగులేని శక్తిగా బిజెపి

**- బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ అన్ పార్టీ... కాంగ్రెస్ కౌంట్ డౌన్ మొదలైంది..**

**బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం రేయింబవళు - కష్టపడిన పార్టీ శ్రేణులకు , అండగా నిలిచిన ఉద్యోగ ఉపాధ్యాయులు, పట్టభద్రులు కు ధన్యవాదాలు...**

**8వ తేది శనివారం రోజున కరీంనగర్ లో జరిగే విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 06:** ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అవతరించిందని , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు చారిత్రకమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.
గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం రోజున చేపట్టబోయే విజయోత్సవ ర్యాలీ సందర్భంగా ముఖ్య నేతల తో సమావేశం నిర్వహించారు.
ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు. బిజెపి కి ఈ ఎన్నికల్లో అండగా నిలిచిన టీచర్స్, పట్టభద్రుల కు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనబడిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయ మాటలు మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. ప్రధానంగా ఉద్యోగులు , పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని , అందుకే ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చారన్నారు. బిజెపిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఏకమై అనేక కుట్రలు కుతంత్రాలు చేసి , విచ్చలవిడి డబ్బులు పంపిణీ చేసినా ఆ రెండు పార్టీలకు గుణపాఠం వచ్చే విధంగా టీచర్స్ పట్టభద్రులు తీర్పు ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైంది అని అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లో బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీ శనివారం రోజున మధ్యాహ్నం 3:00 కు కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి ప్రారంభమై తెలంగాణ చౌక్ వరకు కొనసాగుతుందన్నారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీని బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు , డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ , సీనియర్ నాయకులు కన్నె బోయిన ఓదెలు జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , రంగు భాస్కరా చారి , కన్న కృష్ణ, సాయిని మల్లేశం, కళ్లెం వాసు దేవ రెడ్డి , కోశాధికారి వైద రామానుజం , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర , అలివేలు సమ్మిరెడ్డి , బండ రమణారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , నాయకురాలు శిల్ప వేదం , ఎస్సీ , ఎస్టి మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, కట్టరాజు లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, జోన్ అధ్యక్షులు , ఇన్చార్జులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మలుగా ఉంటే ప్రయోజనం ఏంటి


**చెన్నై:** దేశంలో తాజా జనాభా లెక్కల ప్రకారం ఎంపీల సంఖ్య పెంచి, వారిని అలంకార బొమ్మలుగా కూర్చొబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ ప్రశ్నించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల రాష్ట్రానికి ఏదైనా అన్యాయం జరుగుతుందని తెలిస్తే అన్ని పార్టీలతో కలిసి టీవీకే పోరాటం చేస్తుందని ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని 84వ ఆర్టికల్ సవరణ మేరకు లోక్‌సభ సీట్ల పునర్విభజనను 2026 వరకు నిలుపుదల చేసారన్నారు. ఆ తర్వాత పునర్విభజనపై కేంద్రం దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. అయితే, ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన చేస్తారన్న విషయంపై స్పష్టత లేదన్నారు. లోక్‌సభలో సీట్ల సంఖ్య పెం చాలన్నా, తగ్గించాలన్నా.. మరోమారు రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. ఈ పునర్విభజన ఏ విధంగా జరిగినా అందులో జనాభా సంఖ్య మాత్రం ప్రధాన ప్రాతిపదికంగా ఉంటుందనేది బహిరంగ రహస్యమన్నారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ఆస్కారం ఉందన్నారు. గడిచిన 50 యేళ్ళుగా విద్య, వైద్యం, కుటుంబ నియంత్రణ వంటి అంశాలపై తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు రూ.కోట్లు



వెచ్చించి, విజయం సాధించాయన్నారు. ఇప్పుడది దక్షిణాది రాష్ట్రాలకు అపార మైన నష్టాన్ని చేకూర్చుతుందన్నారు. ఇప్పటికే ఒక రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లుంటే ఇతర రాష్ట్రాల కంటే ఆ రాష్ట్రం ఎంతో శక్తివంతంగా ఉంటుందన్నారు. పునర్విభజన వల్ల ఈ సీట్ల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే యూపీ లేదా బీహార్ వంటి రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెరిగితే దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించజాలమన్నారు. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని 888 మంది ఎంపీలు కూర్చొనేలా కేంద్ర తీర్చిదిద్దడం వెనుక దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా తెలుస్తుందన్నారు. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి హాని కలగకుండా ఇతర రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా పునర్విభజన చేసినప్పటికీ దాన్ని కూడా అంగీకరించలేమన్నారు. ఎంపీల సంఖ్య పెంచుకుని వారిని అలంకార బొమ్మలుగా కూర్చోబెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. లోక్‌సభ, శాసనసభ సభ్యుల సంఖ్య తక్కువ అనేది ప్రజాసమస్య కాదన్నారు. దానికంటే అనేక సమస్యలు సమాజంలో ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం పాలకులు దృష్టిసారించాని కోరారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే సొమ్మును లక్షల కోట్ల రూపాయలను ఎంపీల జీతభత్యాలకు, ఇతర సౌకర్యాలకు ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని 1971 జనాభా లెక్కల ప్రకారం చేపట్టిన ఎంపీల సీట్ల సంఖ్యలో ఎలాంటి మార్పులు లేకుండా యధాతథంగా ఉంచాలన్నారు. అలాకుండా తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్య పునర్విభజించి, ఒకటి రెండు రాష్ట్రాల్లో వచ్చిన సీట్ల సంఖ్యతో అధికారాన్ని చెలాయించాలని చూస్తే మాత్రం రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కలిసి తాము పోరాటం చేస్తామని విజయ్ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్‌తో పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు నష్టం

**న్యూఢిల్లీ:** లోక్‌సభ సీట్ల గురించి డీలిమిటేషన్ చేపట్టనున్న నేపథ్యంలో ఆ ప్రక్రియపై పలు రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ నేత, చండీఘడ్ ఎంపీ మనీష్ తివారీ కీలక ఆరోపణలు చేశారు. డీలిమిటేషన్‌తో పంజాబ్, హర్యానా రాష్ట్రాలు.. లోక్‌సభ సీట్లను కోల్పోనున్నట్లు తెలిపారు. ఒకవేళ జనాభా ఆధారంగా కొత్తగా లోక్‌సభ స్థానాలను విభజిస్తే, అప్పుడు పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు నష్టం జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. తాజా జనాభా లెక్కల్ని పరిగణలోకి తీసుకుంటే, దక్షిణాది రాష్ట్రాలే కాదు.. ఉత్తరాదిలోని పంజాబ్, హర్యానా రాష్ట్రాలు సీట్లు కోల్పోతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పంజాబ్‌లో 13, హర్యానాలో 10 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఒకవేళ కొత్తగా



డీలిమిటేషన్ చేపడితే, అప్పుడు ఆ సీట్ల సంఖ్య 18కి తగ్గిపోతుందని మనీష్ తివారీ తెలిపారు. అయితే జనాభా నియంత్రణ లేని సెంట్రల్ ఇండియా రాష్ట్రాలు మాత్రమే కొత్త డీలిమిటేషన్ ప్రక్రియతో లాభం పొందుతాయని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటరీ సీట్ల సంఖ్య తగ్గితే అప్పుడు పరిస్థితి గందరగోళంగా ఉంటుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ సీట్ల పంపకం ఎలా జరుగుతుందో చెప్పడం కష్టమే అన్నారు. పంజాబ్, హర్యానా, హిమాచల్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలు డీలిమిటేషన్‌ను అంగీకరిస్తాయా లేదా అన్న అంశం డౌట్‌గా ఉందన్నారు. డీలిమిటేషన్‌ను కొత్త ఫార్ములా కనుగొనాలని, లేదంటే ఆ ప్రక్రియను నిలిపివేయాలని మనీష్ తివారీ అభిప్రాయపడ్డారు. 1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలని ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ చేసిన అభ్యర్థనకు చెందిన వార్తను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారాయన.

## కోర్టులో భాజపా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు సంబరాలు




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 06 :**ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించడంతో గురువారం రోజున బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టులో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ కు చెందిన న్యాయవాదులు, పార్టీ సభ్యులు "తియ్యని పండుగ" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. మిఠాయిల పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు విజయాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ కె. శ్రవణ్ కుమార్, కో కన్వీనర్ కొలిపాక చంద్రమౌళి లు మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. ఎన్నికలు జరిగిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పార్టీ బలోపేతానికి దారి చూపాయన్నారు. గెలిచిన అభ్యర్థులు ఉద్యోగ ఉపాధ్యాయుల, పట్టభద్రుల, ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు జయోత్సవ సంబరాల్లో భాజపా లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం

**లక్నో :** మహాకుంభమేళా చాలా మంది రాతల్ని మార్చేసింది. ఆన్ లైన్ లో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే మాత్రమే కాదు.. ఇలా బయటకు తెలియని చాలా మంది సూపర్ స్టార్లు అయ్యారు. కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. అలాంటి వారిలో ఒకరు బోటు యజమని. ఆయన నెరన్నరలో ఏకంగా ముప్పై కోట్ల రూపాయలు సంపాదించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా జరిగిన భారీ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివరించారు. వివిధ రంగాలలో 3 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. పడవ నడిపే కుటుంబం ఎంత సంపాదించిందో యోగి ఆదిత్యనాథ్ వివరించారు. 130 పడవలను నిర్వహిస్తున్న ఒక కుటుంబం 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం ఆర్జించిందని, ప్రతి పడవ రోజుకు యాభైవేలకుపైగా సంపాదించారని తెలిపారు. 45 రోజుల్ వారు 30 కోట్లు లాభం పొందారు... అంటే ప్రతి పడవ రూ. 23 లక్షలు సంపాదించిందని సీఎం తెలిపారు. మహా కుంభ్‌కు ప్రభుత్వం రూ.7,500 కోట్లు పెట్టుబడి పెట్టింది. పన్నుల రూపంలో అంత కంటే ఎక్కువగా వచ్చాయని సీఎం తెలిపారు. మహా కుంభ్ ద్వారా మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పించామని 14 ఫ్లైఓవర్లు, తొమ్మిది అండర్‌పాస్‌లు ,12 కారిడార్లు నిర్మించామన్నారు. భారత జీడీపీ వృద్ధికి ఇవన్నీ ఉపయోగపడతాయన్నారు. అయితే మహాకుంభ్‌లో జరిగిన ఖర్చు ఎక్కువగా ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాల ద్వారా జరిగిందని నిపుణులు చెబుతున్నారు. వీటి ద్వారా జీఎస్టీ రాదని అంటున్నారు. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం సంగతి క్కన పెడితే ఆహారం, నిత్యావసరాలు, పడవ ప్రయాణాలు, స్థానిక కొనుగోళ్లు, నమోదుకాని చిన్న వ్యాపారాలను చేసుకుంటున్న వారు మాత్రం పెద్ద ఎత్తున లాభపడ్డారని అర్థం చేసుకోవచ్చు. కొన్ని పడవల ద్వారానే కోటీశ్వరుడు అయ్యారంటే.. మిగిలిన వ్యాపారులు కూడా అదే స్థాయిలో సంపాదించి ఉంటారని.. ఎన్నో వేల మంది జీవితాలను మహాకుంభ్ మార్చేసి ఉంటుందని అంటున్నారు.

## జైశంకర్‌పై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నం.. ఖండించిన భారత్

**ఢిల్లీ :** లండన్ పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కారుపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. అయితే, ఈ దాడిని భారత్ ఖండించింది. భద్రతా లోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.
మంత్రి జై శంకర్ బుధవారం రాత్రి లండన్‌లోని ఛాథమ్ హౌస్‌లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో ఖలిస్థానీ మద్దతుదారులు ఆయన కారుపై దూసుకువచ్చారు. పలువురు భారత జాతీయ జెండాలను చించే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ ఘటనపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం త్రీవంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది.

## ఉదయనిధిపై కొత్త కేసులు నమోదు చేయొద్దు

డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గానూ కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. కాగా, 'సనాతన ధర్మం'పై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, పలువురు తీవ్రంగా తప్పుపట్టారు. ఇక ఆయన వ్యాఖ్యలపై దేశావ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అనేక ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. తాజాగా బీహార్‌లో ఇదే అంశంపై మరో కేసు నమోదైంది. దీంతో ఉదయనిధి స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన బహుళ ఎఫ్ఐఆర్‌లను ఏకీకృతం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. సనాతన ధర్మం అంశంలో కోర్టు అనుమతి లేకుండా ఉదయనిధి స్టాలిన్‌పై కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని ఆదేశించింది. 2023లో చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిది. దాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో స్టాలిన్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, ఉదయనిధి మాత్రం తన వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేదే లేదని తెగేసి చెప్పారు.

# ఇందిరమ్మ ఇళ్లకు
# భూమి పూజ చేసిన తౌటం ఝాన్సీ రాణి





**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి మార్చి 06**
కమలా పూర్ మండల పరిధిలో గల దేశరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన తౌటం ఝాన్సీ రాణి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్న కమలాపూర్ మండలం దేశరాజు పల్లి గ్రామంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య మార్కెట్ డైరెక్టర్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ఈరోజు భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గ్రామస్తులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ బాబు కృతజ్ఞతలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, బొల్లం రాజి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మిట్టపల్లి సుభాష్, గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్ గౌడ్ ,కిన్నెర కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణుదాసు వంశీధర్ రావు, నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య, ఇస్తారి, ఇజిగిరి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, అసిఫ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పేట లో బిజెపి సంబరాలు




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 6.**
పట్టభద్రుల ఎమ్మెల్సీ గా బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో బీజేపీ సంబరాలు జరిపారు. తెలంగాణలో మూడున్నర సంవత్సరాల తర్వాత రానున్న అసెంబ్లీ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో తెలంగాణలో కాషాయపు జెండా ఎగుర వేస్తామని,త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బాణాసంచా లను పేల్చి స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోనేటి సాయన్న జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దుల బుగ్గా రెడ్డి, కంచర్ల పరుశరాములు, జిల్లా అధికార ప్రతినిధి బందారపు లక్ష్మారెడ్డి దాసరి గణేష్, కృష్ణ హరి, బోమ్మడి స్వామి రాజ్ కుమార్ నంది నరేష్, రాగుల గాల్ రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి , కమ్మరి ఆంజనేయులు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కిరణ్ నాయక్ , మానుక కుమార్ అనూష్ యాదవ్, బోడావత్ రవి నాయక్ మధు, బీజేవైఎం నాయకులు సృజన్ కొండాపురం సత్యమురెడ్డి, రామచంద్రారెడ్డి ,మిరియాల కార్ రవి ,ప్రదీప్ రెడ్డి , గాజుల దాసు, అంతర్పుల తిరుపతి వంగా శ్రీకాంత్ రెడ్డి దీటి నరసయ్య, బాలా గౌడ్, ఉడుగుల యాదగిరి, రావి నాయక్ దొంతి రాజేందర్ రెడ్డి, మానుక బాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



**షణ్ముఖ వెలుగు శ్రీ రంగాపురం ప్రతినిధి మార్చి 06:** ఉమ్మడి నల్గొండ,ఖమ్మం, వరంగల్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీ పాల్ రెడ్డి అఖండ మెజార్టీ తో గెలుపొందిన సందర్భంగా పిఆర్టియు టిఎస్ శ్రీ రంగాపూరం మండల అధ్యక్షులు వసంతపురం రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పాల్ రెడ్డి విజయం యావత్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు శుభ సూచకమని,పెండింగ్ లో ఉన్న డీఎలతో పాటు మెరుగైన పిఆర్సి సాధనకు మరియు పాత పెన్షన్ ధ్యేయంగా ఆయన పోరాడుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి,పెబ్బేరు మండల అధ్యక్షులు చిన్న రాములు,కార్యవర్గ సభ్యులు దామోదర్ బాబు, రవీందర్ రెడ్డి నాగేంద్రం గౌడ్ ఎల్ల స్వామి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతులను ఆదుకోవాలి
# రైతు ఐక్యవేదిక నాయకుల డిమాండ్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 06:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం లో భాగంగా మార్క్ ఫెడ్ ద్వారా పసుపుకు15 వేల కనీస మద్దతు ధర కల్పిస్తూ బోనస్ అందజేసి పసుపు రైతులను ఆదుకోవాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రోజున మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు కొత్త దాం రాజ్ పల్లి గ్రామాల్లోని రైతులను కలిసి మార్చి 11 వ తేదీన చేపట్టబోయే మహా ధర్నా కార్యక్రమం గురించి చర్చించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే సీజన్ లో 16 వేల నుండి 18 వేల రూపాయల వరకు పసుపు ధర పలికిందని కానీ ఈ సంవత్సరం ఎనిమిది వేల నుండి పదకొండు వేల వరకు మాత్రమే ధర పలుకుతుందని గత సంవత్సరానికి ఇప్పటికి సగానికి సగం ధర పడిపోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ విధంగా కొనుగోలు చేశారో ఆ విధంగా కొనుగోలు చేయాలని రైతు ఐక్య వేదిక నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి, రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, రైతు ఐక్యవేదిక మండల అధ్యక్షులు డబ్బా రమేష్ రెడ్డి, రైతు నాయకులు కాటి పల్లి గంగారెడ్డి, తురుక శ్రీధర్ రెడ్డి, బందేలా మల్లయ్య, కొమ్ముల సంతోష్, కాటిపల్లి ఆదిరెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి, పుంద్ర శ్రీనివాస్, కళ్ళెం మహిపాల్,సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి ఎన్టీఆర్,బద్దం కమలాకర్, లింబా రెడ్డి, భూమా రెడ్డి సత్యనారాయణ గంగరాజాం, శ్రీనివాస్ రెడ్డి, లచ్చయ్య, గంగారెడ్డి, వినోద్ రెడ్డి,హరీష్,రాజేందర్, రైతులు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సూరారం లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన జిహెచ్ఎంసి అధికారులు

హైకోర్టు ఆదేశాలతో కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 06:** అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి గాజుల రామారం టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝులిపించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం సర్కిల్ పరిధిలోని సూరారం లో గత కొంత కాలంగా అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ కొంతమంది పబ్బం గడుపుకుంటున్నారు జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతూ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ భారీ భవనాలను ప్రైవేట్ హాస్టళ్లకు అద్దెకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అంశం పై వ్యాపారస్తులు అక్రమ నిర్మాణాలపై హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు స్పందించిన న్యాయ స్థానం జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీ భవనాలను కూల్చి వేయాలని ఉత్తర్వులను న్యాయస్థానం జారీ చేసింది. దీంతో స్పందించిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం అక్రమ నిర్మాణాల పై చర్యలకు సిద్ధమయ్యారు. సూరారం పోలీసుల బందో బస్తు మధ్య సూరారం సిద్ధి వినాయక నగర్ లో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. దీంతో ఆందోళన వ్యక్తం చేసిన అక్రమ నిర్మాణదారులు స్థానిక కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతో కూల్చివేత లను అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. మొదట అధికారులపై అవినీతి ఆరోపణలు చేసిన అక్రమ నిర్మాణదారులు ఆ తర్వాత జిహెచ్ఎంసి సిబ్బందిని కూల్చివేత ల్లో అడ్డుకునే ప్రయత్నం చేశారు. కొంతసేపు అక్కడ వాగ్వాదం జరగడంతో సూరారం పోలీసులు అక్కడికి చేరుకొని గొడవలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి-ప్రణవ్

- పాడి పంటలతో బేతిగల్ గ్రామం విరసిల్లాలి..
- బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 06:** వీణ వంక మండలం బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూ లక్ష్మి, మహలక్ష్మి, బొడ్రాయి, సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు. శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు వీణవంక మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరీక్షలు అనగానే విద్యార్థులు భయపడొద్దు: సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్




**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి మార్చి 06:** మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఎల్లాపూర్ లో(తిమ్మాపూర్ , వర్ధన్నపేట)డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలు అనగానే బయ పడకుండా సరియైన సమయాన్ని కేటాయించి ఒక క్రమ పద్ధతిలో సబ్జెక్టుల వారీగా చదవాలని సూచించారు. విద్యార్థుల్లో ఏదో తెలియని భయం మేము పాస్ అవుతామో లేదా ఫెయిల్ అయితామో అని భయాందోళనకు గురి కాకుండా ఉండాలని అన్నారు విద్యార్థులు ఎక్కువగా గత పరీక్ష పేపర్లను చదవాలని, ప్రశాంత వాతావరణంలో చదవాలని సూచించారు. ఏమైనా మానసికంగా సమస్య అనిపిస్తే 14416 టెలీమానాస్ కు కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి వైస్ ప్రిన్సిపాల్ సుమలత,డాక్టరు ఇజ్జగిరి సురేష్ హెల్త్ సూపర్వైజర్ ఇంద్రారెడ్డి, పాఠశాల టీచర్స్ ,సోషల్ వర్కర్ నరేష్, ఎఎన్ఎం సంపూర్ణ ఆశ వర్కర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నకిలీ వైద్య సర్టిఫికెట్లు సృష్టించిన వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి జె కొమురయ్య సస్పెన్షన్

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 06:** నకిలీ వైద్య సర్టిఫికెట్లు సృష్టించిన వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లి పివిసి కార్యాలయంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న జె. కొమురయ్య జనవరి 19, 2024 న మెడికల్ ఇన్ వాలిడేషన్ కోసం దరఖాస్తు చేసుకొని కరీంనగర్ లోని సన్ షైన్ హాస్పిటల్స్ జారీ చేసిన సర్టిఫికెట్లను సమర్పించాడు. అతడు సమర్పించిన సర్టిఫికెట్స్ పై జరిపిన విచారణలో జె. కొమురయ్య సమర్పించిన సన్ షైన్ హాస్పిటల్స్ వైద్య సర్టిఫికెట్లు ఫేక్ అని తేలింది. 2017 నుంచి సదరు వైద్యుడు ఆసుపత్రిలో పనిచేయడం లేదని, లెటర్ హెడ్, స్టాంప్స్ మొత్తం నకిలీ అని, సంతకాలు కూడా వైద్యులు చేయలేదని విచారణలో గుర్తించారు. కిలీ వైద్య పత్రాలు సృష్టించినందున సంబంధిత వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి పై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో సంబంధిత సెక్షన్ల తో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించినందున వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలి...
## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 06** :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబరు 8 లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను అందించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం అందించే విషయంలో అర్హులైన పేదలకు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ పాలన 15 నెలలు గడుస్తున్నప్పటికీ అమలు కాకపోవటం శోచనీయమన్నారు. పేదల పక్షాన సిపిఐ పోరాటాలు ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బహుమతుల ప్రధానోత్సవానికి
## ప్రభుత్వ విప్ ఐలయ్య కు జననీ ఆహ్వానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 06:** ఇటీవల జననీ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గురువారం ఆహ్వానం పలికారు. రేపు ఉదయం 11 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని ఓ సమావేశ కూడలి లో నిర్వహించడం జరుగుతుందని కమలాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ చైర్మన్ మైదం భాస్కర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఏజాజ్ సాగర్ రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,గంజాయి రహిత జిల్లాగా మారుద్దాం...

**'గంజాయి, డ్రగ్స్' మహమ్మారిని తరిమికొడదాం యువతను కాపాడుదాం.**

**సేవ్ యూత్... సేవ్ వనపర్తి...జిల్లా ఎస్పీ రావుల.గిరిధర్**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 06:** డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు.అంతర్జాతీయ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై,గంజాయి, డ్రగ్స్,ప్రమాదకర డ్రైవింగ్ పై గురువారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని,వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే వెంటనే తమ పరిధిలోని పీఎస్‌లో కానీ, జిల్లా డ్రగ్ కంట్రోల్ నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు.తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్,వర్క్ ఫ్రమ్ హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ,కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు.అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించమని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలియజేశారు.నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని,వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని,సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని,మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకో కూడదని,ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప,మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్ బుక్ లో గాని, ఇన్ స్టాగ్రామ్ లో గాని,మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని,అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని,సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి,తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి,

తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని విద్యార్థులకు వివరించడం జరిగింది.అదేవిధంగా ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్, మద్యం అల్లవాటు చేసుకోరాదని చెప్పారు.చెడు అలవాట్లు వాడకుండా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని చెప్పారు.చిన్న చిన్న పిల్లలు గంజాయికి అలవాటు పడి బానిసలుగా మారుతున్నారని,అది మనుషుల జీవితాలనే నాశనం చేస్తుందని,చట్టరీత్యా నేరమని చెప్పారు.అలా ఎవరైనా గంజాయి తాగినా ,విక్రయించినా డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.18 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వెహికిల్స్ నడపాలని,ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చట్ట రీత్యా అది నేరమని,ప్రమాదాలు జరిగితే కుటుంబాలే రోడ్డున పడే అవకాశం ఉంటుంది కనుక వెహికిల్స్ నడిపేవారు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంవిఐ,వాసుదేవరావు, పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ఎంఈవో జయరాములు, కౌన్సిల్ సభ్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు ను సందర్శించిన కలెక్టర్

**పసుపు కొనుగోలు ను ప్రత్యేకంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 06:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించిన కలెక్టర్ సత్య ప్రసాద్ ను సన్మానించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం యార్డు లో ఆరబోసిన పసుపు ను పరిశీలించారు. పసుపులో పలు రకాల గురించి వ్యవసాయ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పసుపు ధాన్యం కొనుగోలు ఎలా చేస్తున్నారని, ఎక్కడికి ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడుతూ ఎన్ని ఎకరాలలో పంట వేశారని, ఎంత పంట వచ్చిందని, పసుపు క్వింటాల్ కు మద్దతు ధర ఎలా వుందని, లాభ, నష్టాలకు సంబంధించిన అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏ రకంగా పసుపు కొనుగోలు చేస్తున్నారనేది యాక్షన్ ప్లాన్ వేలం ద్వారా స్వయంగా కలెక్టర్ ప్రత్యక్షంగా చూశారు. కార్యక్రమం లో జిల్లా మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వ్యాపారవేత్తలు మహాజన్ నర్సింలు పుల్లూరి నవీన్ ఎల్మీ రవి కుమార్ అడ్తిదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి






**- బీజేపీ సీనియర్ నేత డాక్టర్ రఘు చిట్నేని**

**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని బీజేపీ సీనియర్ నేత, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం కోరుట్ల పట్టణంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆది నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అప్పటి కాంగ్రెస్ ప్రతినిధులు అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఆశించిన మేరకు పాలన అందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమమైన మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర కర్మకారాన్ని గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా గాలికి వదిలేశాయని విమర్శించారు సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృతంలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అసలైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. అసలు నిజాం షుగర్ ఫ్యాక్టరీలను నాశనం చేసిందే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలని విమర్శించారు. 2013లో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చక్కెర కర్మగారాన్ని, ఇక్కడ చెరుకు రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ లేఆఫ్ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తూ చక్కెర కర్మాగార రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అయినప్పటికీ చక్కెర కర్మా గారాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అప్పట్లోనే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇక్కడి చెరుకు రైతులు, పసుపు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల నవోదయ విద్య సంస్థను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇక్కడ రెండు యూనిట్లను ఏర్పాటు చేయడానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మొదటి నుంచి కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన కృషి మేరకు ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఒకటి, నిజామాబాద్ పరిధిలో ఉన్న జక్రాన్ పల్లిలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ఇదంతా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ తీసుకోవడం కారణంగానే సఫలీకృతం అయ్యామని వివరించారు. అయితే నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో ఇటీవల నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందు వచ్చినప్పటికీ అక్కడ ఎమ్మెల్యే అవగాహన లేని కారణంగా తాత్కాలికంగా అక్కడ నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం నిలిచిపోయిందని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని గత ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడిపిస్తుందని ఆశించిన చెరుకు రైతులకు మాత్రం నిరాశే మిగిలిందని ఆరోపించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల మంది చెరుకు రైతుల ఆవేదనను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పట్టించుకోని ఇదంతా చేస్తూ ఉంటే ఇతర పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని ఆది నుంచి కాంగ్రెస్, బిఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా నవోదయ గురుకుల పాఠశాల ఏర్పాటులో సైతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేశారు. ఆయన చొరవ మేరకు ఇటీవల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో రెండు నవోదయ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కానీ నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అక్కడ అవగాహన లేమితో నిజం షుగర్స్ భూముల్లో నవోదయ విద్యా సంస్థను ఏర్పాటు చేయడానికి కొంతమేర ప్రయత్నాలు జరిగాయని, అది సఫలీకృతం కాకపోవడంతో నవోదయ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి మరో సంవత్సరం పడుతుండడంతో ఇక్కడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటు చెరుకు రైతులు, ఇటు విద్యార్థులను మోసం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత పార్టీ నేతలు కళ్ళు తెరిచి అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన సహకారం అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది వడ్డేపల్లి శ్రీనివాస్ యువ మోర్చా నాయకుడు దొనికెల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## 5వ సిఐఐ ఎంఎస్ ఎంఈ ఎక్స్పో -2025 ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి మార్చి 06:** ఉప్పల్ నియోజకవర్గ చర్లపల్లి డివిజన్ పరిధిలోని పారిశ్రామిక వాడలో చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఇండస్ట్రీస్ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఆయన అన్నారు, స్టాల్ ఏర్పాటు చేసిన కంపెనీ వారికి అభినందనలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన అన్నారు 150 కోట్ల తో పారిశ్రామిక వాడలో రోడ్ల కోసం నిధులు మంజూరు చేయించాను అని కన్వెన్షన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. దాని ఏర్పాటు కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో టిఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, సి ఐఎ అధ్యక్షుడు గోవింద రెడ్డి, చైర్మెన్ రోషి రెడ్డి చంద్ర శేఖర్, వెంకట రమణ, మోహన్, మూర్తి , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కొమ్మిడి శకుంతల, ప్రభాకర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి మార్చి 06:** అడ్డ గూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి గ్రామస్థులకు త్రాగునీటి సమస్య ఉండొద్దు అనే సంకల్పంతో గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు మండల మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య మెట్టు భాస్కర్ రెడ్డి, పోగుల నర్సిరెడ్డి తోట కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్, కొమ్మిడి కృష్ణారెడ్డి, కుకుట్ల రాజు, గుర్రం శ్రీనివాస్, తోట నర్సిరెడ్డి, తోట మల్లారెడ్డి,తోట నవీన్ కుమార్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.